بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَ نُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

**Summary of Friday Sermon Hadzrat Khalifatul Masih V 29.05.2020 (Telugu)**

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు అల్లాహ్ తఆలా సహాయ సహాకారాలు అందుటకు, అహ్మదియ్య సంస్థ నిజమైనదనుటకు నిదర్శనము.

హజ్రత్ అమీరుల్ ముఅమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 29.05.2020 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

**అష్‌హదు అన్ లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీక లహు వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజ్ బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్– బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం– అల్ హందు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ – అర్రహ్మా నిర్రహీం –మాలికి యౌమిద్దీన్– ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్– ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ– సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలా జ్జాల్లీన్.**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనా నంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి:

అల్లాహ్ తఆలా ఈ వాగ్దానము మేరకు వారి మరణము తర్వాత ఖిలాఫత్ వ్యవస్థ ప్రారంభమయ్యెను. వర్తమాన ఖలీఫాకు సంస్థ సభ్యులకు మధ్య సత్యత, వినమ్రపూర్వక, ప్రేమానురాగాల సంబంధము లేనంత వరకు కేవలం వ్యవస్థ ప్రారంభమవడం ఎలాంటి ప్రాధాన్యతను సంతరించుకోదు. ఈ సంబంధమును అల్లాహ్ తఆలాయే పుట్టించును. ఏ మనిషి లేదా మానవ ప్రయత్నము ఈ సంబంధమును పుట్టించలేదు, స్థాపించలేదు. సంస్థ ఐక్యత, కలిసి మెలిసి వుండుట, అభివృద్ధికి ఈ సంబంధమే ఆధారము. అల్లాహ్ తఆలా వాగ్దానము పూర్తి అగుటకు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు అల్లాహ్ తఆలా సహాయ సహాకారాలు అందుటకు, అహ్మదియ్య సంస్థ నిజమైనదనుటకు నిదర్శనము. ఖిలాఫత్ పట్ల సంస్థ సభ్యుల సంబంధములో పాత అహ్మదీయులున్నారు, క్రొత్తగా చేరినవారు కూడ వున్నారు, నవయువకులు కూడ వున్నారు, పిల్లలు కూడ వున్నారు, స్త్రీలు కూడ వున్నారు, వర్తమాన ఖలీఫాను ఎన్నడు చూడని సుదూర ప్రాంతాల అహ్మదీయులందరున్నారు. వీరందరు వినయము, విధేయతలో ముందున్నారు, ముందడుగు వేయుటకు ప్రయత్నిస్తున్నారు. వర్తమాన ఖలీఫా సందేశము అందినప్పుడు దానిని ఆచరించుటకు ప్రయత్నిస్తారు. ప్రేమ, అభిమానమును వీరు వ్యక్తపరచినప్పుడు ఆశ్చర్యము కలుగుతుంది. అల్లాహ్ తఆలా వాగ్దానము పూర్తగుటకు ఇవన్ని ఆచరణాత్మక సాక్ష్యములు. సంస్థ ప్రగతి కూడ ఈ సంబంధముతోనే ముడిపడి వున్నది. సంస్థకు ఖిలాఫత్ పట్ల వున్న సంబంధము, వర్తమాన ఖలీఫాకు జమాఅత్ పట్ల వున్న సంబంధము అల్లాహ్ తఆలా సహాయ సహాకారాలకు నిదర్శనము. ఇవి నోటి మాటలు మాత్రమే కావు. అహ్మదీయులు ఈ విషయములను వెల్లడించిన వేలాది, లక్షలాది సంఘటనలు గలవు. ఈ సంఘటనలను క్రోడీకరించినచో అనేక పెద్ద సంపుటిలు సిద్ధమగును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మృతి చెందిన తర్వాత ఈ సంస్థ అంతమైపోవునని వ్యతిరేకులు భావించిరి. కాని సంస్థ సభ్యుల ఈ సత్యత, వినమ్రపూర్వక, ప్రేమానురాగాల బంధము ఖిలాఫత్‌తో, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో పెరుగుతూనే పోతున్నది. ఇలా జరగాల్సిందే.

ఎందుకనగా ఇది హ్జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీల ప్రకారము జరుగుతున్నది. ఇప్పుడు నేను కొన్ని సంఘటనలను ప్రవేశపెట్టెదను.

అల్ బదర్ పత్రిక సంపాదకులు హ్జ్రత్ ఖలీఫతుల్ మసీహీల్ అవ్వల్ రజియల్లాహు అన్హు అనారోగ్య రోజుల గురించి ఇట్లు వ్రాసిరి. ఈ రోజులలో సేవకుల ఉత్తరములు పరామర్శించుటకు అధికంగా వస్తున్నవి. పరామర్శిస్తు ఉత్తరములు వ్రాస్తున్న వారందరి కొరకు దుఆ చేస్తున్నాని ఈ ఉత్తరముల గురించి హ్జ్రత్ ఖలీఫతుల్ మసీహీల్ అవ్వల్ తెలిపిరి. సంపాదకులు ఇట్లు వ్రాసిరి. అభిమానులు తమ ప్రేమను విచిత్ర రూపంలో వ్యక్తపరుస్తున్నారు. వీటిలోని కొన్ని ఉత్తరముల పంక్తులను ఉదాహరణగా పొందుపరుస్తున్నాను. హకీమ్ ముహమ్మద్ హుసేన్ ఖురైషీ గారిట్లు వ్రాసిరి. నేనొక రోజు అల్లాహ్ తఆలా ఆస్థానములో ఇట్లు వేడుకొన్నాను. ఓ అల్లాహ్! హ్జ్రత్ నూహ్ జీవిత అవసరములు ఒక పరిమిత ప్రాంతానికే అవసరముండెను. కాని ఇప్పటి అవసరాలు నీకు మంచిగా తెలుసు. కావున మా విన్నపమును ఆమోదించి మా ఇమామ్‌కు నూహ్ లాంటి జీవితము ప్రసాదించుము.

1924వ సంవత్సరములో హ్జ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని యూరప్ పర్యటనకు వచ్చిరి. అది తాత్కాలిక ఎడబాటు అయినను అది సంస్థ సభ్యులను కలవర పెట్టించెను. దీనిని ఒక కథనము ద్వారా అంచనా వేయవచ్చును. స్టేషన్ మాస్టర్ అయిన బాబు సిరాజ్ దీన్ గారిట్లు వ్రాసిరి. నా యజమాని! మేము దూరమున్నాము. వివశులమైనాము. సాధ్యమైనచో మేము హుజూర్ పాదముల ధూళిగా మారే వారము. తద్వారా ఎడబాటును భరించవలసి వచ్చేది కాదు. యజమాని! నేను నాలుగు సంవత్సరముల నుండి శాంతి నియలము (ఖాదియాన్)నకు రాలేదు. కాని తలచినప్పుడు హుజూర్ పాదములను తాకవచ్చుననే నమ్మకముండెను. కాని ఇప్పుడు ఒక్కొక్క రోజు కష్టతరమగుతున్నది. పవిత్రమైన అల్లాహ్ హుజూర్‌ను త్వరగా క్షేమంగా, విజయము, సహాయముతో తిరిగి పంపుగాక!.

మూడవ ఖలీఫా కాలము వచ్చినది. అమెరికా నివాసురాలైన ఒక మహిళ సోదరి నయీమా లతీఫ్ వుండిరి. వారికి ఖిలాఫత్, వర్తమాన ఖలీఫా పట్ల ప్రేమ అతిగా వుండెను. వర్తమాన ఖలీఫా విధేతయకు మొదటి ప్రాధాన్యతనిచ్చేవారు. అమెరికాలో పర్యటిస్తుండగా ముసుగు ప్రాముఖ్యత అంశముపై హ్జ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ ఒక విశ్వవిద్యాలయములో ప్రసంగించగా దానిని విని ఆమె అప్పుడే ముసుగు ధరించడం ప్రారంభించిరి. ఆ కాలములో తమ ప్రాంతములో ఇస్లామీయ ముసుగులో కనిపించే ఏకైక మహిళగా ఆమే కనిపించేవారు. వర్తమాన ఖలీఫా ఆదేశమనే ఆవేదన వుండెను. ఈ సంబంధమును నిర్వర్తించాలని, బైఅత్ చేసినందున ఈ ఆదేశమును పాటించాలని భావించిరి.

ఒక వినమ్రపూర్వక అహ్మదీయులు గౌ॥ ముఖ్తార్ అహ్మద్ ఆఫ్ బాగడ్‌సర్గానా వారి సంఘటన ఇట్లు వినిపించారు. 1974 సం॥లోని పరిస్థితులలో వ్యతిరేకులు చాలా కాలము వరకు వారిని ఇబ్బందికి గురి చేసిరి. అత్యంత ఉత్సాహభరిత ప్రచారకులు అయినందున బంధువులు కూడ తీవ్రంగా ప్రతిఘటించిరి. వారిని పూర్తిగా సామాజిక బహిష్కరణకు గురి చేసిరి. కావున వారు తమ వ్యవసాయ భూమిని విక్రయించి రబ్వా ప్రాంతములో కొంత భూమి కౌలుకు తీసుకొని వ్యవసాయము మొదలు పెట్టిరి. హ్జ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ ఆ ప్రాంతమును ఖాళీగా వదులకూడదనే ఉద్ధేశముతో ఈ విషయమును ఇష్టపడలేదు. వారు దీనిని వెంటనే పాటించిరి. భూ యజమానితో కౌలు నగదును తిరిగి ఇవ్వాలని కోరిరి. అతడు నిరాకరించడంతో ఎదిగిన పంటను, ఇచ్చిన కౌలు నగదును వదిలి తమ స్వంత ప్రాంతమైన బాగడ్ సర్గానాకు చేరుకొనిరి. తాను విక్రయించిన భూమిని అధిక ధర చెల్లించి మరల తిరిగి కొనుగోలు చేసిరి.

అనంతరం హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ వద్దకు చేరుకొని మీ ఆదేశమును పాటించానని వేడుకొనిరి. బదులుగా హుజూర్ రహిమహుల్లాహ్ కూడ సంతృప్తిని వ్యక్తపరచిరి.

అనంతరం హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహ్ కాలము వచ్చినది. ఆఫ్రీకాలో ఏర్పడిన అద్భుత మార్పులు మాజీ జీవిత సమర్పితుల వలన ఈ త్యాగములు సంభవించినవని వారు తెలిపిరి. అక్కడ కనిపిస్తున్న మహా గొప్ప మార్పులు ఎంత అద్భుతమైనవనగా అక్కడి జమాఅతులు వాటిని ఊహించలేవు. ఆ దేశములో ఆశ్చర్యకరమైన మార్పు ఏర్పడినది. అహ్మదియ్యత్ పట్ల మా జాతిలో ఇంత ప్రేమ, సాహానుభూతి పెరిగిపోవునని, సందేశము అందించుటకు ఇంతగా సిద్ధమగునని మేము కూడ ఊహించలేదని అనుభవజ్ఞులైన కొందరు వ్యక్తులు, తమ దేశ ప్రభుత్వములో పలుకుబడి ఉన్న వ్యక్తులు నాతో చెప్పారు. వారిట్లనిరి. ఒకరు నాకిట్లు చెప్పిరి. వారి పేరు తెలుపుట సమంజసము కాదు, వారి దేశము పేరు కూడ చెప్పుట మంచిది కాదు. వారు నాతో ఇట్లనిరి. ఇదేమి జరుగుతున్నదో నాకేమి అంతుపట్టడం లేదు. అహ్మదియ్యా జమాఅత్ ఖలీఫాకు ఇంతటి సేవలందించు అనుగ్రహము మా జాతికి లభించునని నేనెన్నడు ఆలోచించ లేదు. నా ఊహలో కూడ ఈ విషయము లేకుండెను. నేనిక్కడ చూచినది ప్రభుత్వ నాయకులతో ఇలాగే జరుగును. కాని అది కూడ ప్రాపంచిక రూపంలో జరుగును. వారికి తప్ప మరెవరితో ఇటువంటి వ్యవహారము చూడలేదు. ఇంకా వారిట్లు తెలిపిరి. ఇందులో మా జమఅత్ ప్రమేయము ఏమియును లేదు. జరుగుతున్నదంత దైవికంగా జరుగుతున్నది. ఆశ్చర్యకరంగా జరుగుతున్నది. ఇదంత అల్లాహ్ తఆలా పుట్టించనదే.

హుజూర్ అన్వర్ ఇలా తెల్పినారు: ఇక నా కాలమునకు చెందిన విషయాలు. 2004లో నేను నైజీరియా పర్యటనకు వెళ్ళాను. రెండు రోజుల పర్యటన. ముందుగా ప్రోగ్రాము ఏర్పాటు చేయలేదు. దైవికముగా, తప్పని పరిస్థితుల వలన ఏర్పడింది. ఎందుకనగా విమానం అక్కడి నుండే గలదు. కాని అక్కడికి వెళ్ళిన తరువాత ఇక్కడికి తప్పక రావలసి యుండెను, రాక పోయినచో తప్పిదము జరిగేది అనే భావన కల్గింది. కొన్ని రోజుల క్రితమే నైజీరియా జమాఅత్ జల్సా నిర్వహించుకున్నారు. అక్కడి జల్సాలో ప్రజలు అధిక సంఖ్యలోనే పాల్గొన్నారు. కావున నేను అక్కడికి వెళ్ళినచో సుదూర ప్రాంతాలలో ఉన్న ప్రజలు వస్తారనే ఆలోచన లేకుండెను. కాని కేవలం రెండు గంటల వ్యవధిలో నన్ను కలవడం కొరకు సుమారు 30వేల మంది జమాఅత్ సభ్యులు ఏకమైనారు. వారిలో మేము చూసినటు వంటి స్వచ్ఛత వర్ణణాతీతం.

ఖిలాఫత్ పట్ల వారికి ఉన్నటువంటి స్వచ్ఛత, స్వాభిమానంను వర్ణించలేము. వారు వాస్తవానికి వర్తమాన ఖలీఫాను ఎన్నడు ప్రత్యముగా చూడలేదు. కాని వారు చూచుటకు వచ్చినప్పుడు వారి భావాలను చూసినచో ఆశ్చర్యమేస్తుంది. తిరుగు ప్రయాణానికి దుఆ చేస్తున్న సమయంలో కొంత మంది స్త్రీలు, పురుషులు చాలా భావోద్వేగానికి గురైనారు. ఎక్కిఎక్కిపడుతూ ఏడ్వసాగారు. ఆ దృశ్యాన్ని చూసినచో ఆశ్చర్యమేస్తుంది. ఈ అభిమానాన్ని కేవలం అల్లాహ్ తాలాయే పుట్టించగలడు. కేవలం దేవుని ప్రీతి కొరకే పుట్టుతుంది. ఆఫ్రికాలో ఫలాన ఫలాన నగరాలలో మేము జమాఅత్ మిషన్ హౌజ్‌లను మూసివేయించామని, మరికొన్ని ప్రాంతాలలో మూసివేయుటకు వాగ్దానాలు తీసుకున్నామని మౌల్వీలు ప్రచారం చేస్తుంటారు. ఇలా చేశాము, అలా చేశాము అని చాలా గొప్పలు చెప్పుకుంటారు. కాని వారిని అడిగి చూడండి. అక్కడి వారు చూపించే ఈ స్వచ్ఛత, స్వాభిమానం మరియు నేడు ఎం.టి.ఏ ద్వారా ప్రపంచానికి కనిపించే వారి ముఖాలు మరియు మనం కూడ స్వయముగా అక్కడికి

వెళ్ళి ఆ దృశ్యాలను చూస్తున్నాము మరి ఇవ్వన్ని ఏంటివి?. మిషన్ హౌజ్‌లు మూసివేయించడం వలన వచ్చిన ఫలితాలా ఇవి?. మొత్తానికి వారు వారి గొప్ప తనాలను చెప్పుకుంటున్నారు. కాని ఈ విషయాలే మన విశ్వాసాన్ని పటిష్టం చేస్తున్నాయి. పైగా అందులో వృద్ధి చెందుటకు కారణమగుతాయి.

మొత్తానికి నేను కొన్ని ఉదాహరణలను ప్రస్తావించాను. అవి ప్రజల హృదయాలలో స్వచ్ఛతను, విధేయతను అనుబంధమును అల్లాహ్‌తాలాయే పుట్టించును అని స్పష్టముగా తెలియజేస్తున్నాయి. ప్రపంచములో ఏ శక్తి కూడ వాటిని లాగుకొలేదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పినారు: అల్లాహ్ తాలా వాగ్దానాలు పూర్తి కావడంను మీరు చూస్తారు. అల్లాహ్ తాలా వాగ్దానాలు నెరవేరుచుండగా చూచు భాగ్యాన్ని మనలో అనేకులకు కల్పించుగాకా!.

చివరిలో హుజూర్ అన్వర్ మే 27అనగా ఖిలాఫత్ దినోత్సవం నుండి ఒక నూతన ఒరవడిలో వివిధ ప్రాంతాల దృష్ట్యా 8 చానల్స్‌గా ఎం.టి.ఏను విభజించడం జరిగిందని తెల్పుతూ అందుకు తగిన విషయాలను వివరణాత్మకముగా తెల్పినారు. మరల ఇట్లనిరి: అల్లాహ్ తాలా ఇందులో శు భములు కల్గించును గాకా! ఈ ఎం.టి.ఏకు గతంలో కంటే ఎక్కువగా ఇస్లాం యొక్క స్వచ్ఛమైన సందేశాన్ని వ్యాపింపజేయు అవకాశంను కల్పించుగాకా!.

**అల్ హందులిల్లాహి నహ్‌మదుహు వనస్తఈనుహు వనస్తఘ్‌ఫిరుహు వ నూమిను బిహి వన తవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్‌ఫుసినా వమిన్ సయ్యిఆతి అఅమాలినా మన్ యహ్‌ది హిల్లాహు ఫలా ముజిల్ల లహు వమన్ యుజ్‌లిల్‌హు ఫలా హాదియ లహు వ అష్‌హదు అన్ లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీక లహు వ అష్ హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహ్మకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్‌షాఅఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం అల్లకుం తజక్కరూన్ ఫజ్‌కురుల్లాహ్ యజ్‌కురుకుం వద్‌వూ హు యస్తజిబ్‌లకుం వల జిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
|---|---|
| .............................................. | .............................................. |
| .............................................. | .............................................. |
| .............................................. | .............................................. |
| .............................................. | .............................................. |